ప్రజాశక్తి

Vol. 2, no. 87

(Apr. 2, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 87

(Apr. 2, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 2–4–47 బుధవారం [సంచిక 87

బీహారు పోలీసు సమ్మె

337 పోలీసు ఖైదీలు

పాట్నా, మార్చి 31

పోలీసు సమ్మె ఆగిపోయింది. ఆ సమ్మెలో పాల్గొన్నందుకు 877 మంది పోలీసుల నిప్పుడు జైల్లో నిర్బంధించారు. అందులో 74 గురిని బర్తరఫ్ చేశారు. 89 మందిమీద కేసు పెట్టారు. అరుగురికి అప్పుడే శిక్షలు పడినవి.

16 మందిపై వారంట్లున్నవి. వారింకా దొరకలేదు.

పాట్నాలోని సాయుధ పోలీసులింకా లొంగిపోలేదని తెలుస్తున్నది. ఇక్కడి పోలీసు నాయకుడు రామనరేశ్ తివారీని అరెస్టు చేశారు.

మద్రాసు కార్మికుల సమ్మె

నిరసన తీర్మానం త్రోసివేశారు

మద్రాసు, ఏప్రియల్ 1

శాసనసభలో [illegible] సభ్యుడు శ్రీ వెంకటేశ్వర్లు బకింగ్‌హామ్ కర్నాటిక్ మిల్లు కార్మిక సమ్మెను గురించి చర్చించుటకు నిరసన తీర్మానం తీసుకొని వచ్చారు.

కార్మికమంత్రి డాక్టరు రాజన్ తీర్మానం ప్రవేశ పెట్టడానికి అభ్యంతరం పెట్టగా స్పీకరు వెంకటేశ్వర్లుగారి తీర్మానం త్రోసివేశారు.

గాంధీ వైస్రాయి సమావేశం

సంప్రతింపుల ప్రాథమికదశ

న్యూఢిల్లీ, ఏప్రెల్ 1

గాంధీజీ ఈరోజు ఉదయం వైస్రాయి మౌంటుబాటన్‌తో 2 గంటలసేపు సంప్రతింపులు సాగించారు.

★

న్యూఢిల్లీ, మార్చి 31

మహాత్మా గాంధీ ఢిల్లీకి రాగానే పండిత నెహ్రూతో చాలసేపు సంప్రతించారు. తాను, మిగత తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెస్ సభ్యులు వైస్రాయితో సంభాషణలు జరిపిన సంగతులను, తమ అభిప్రాయాలను నెహ్రూ, గాంధీజీకి తెలియజేసినట్టు తెలుస్తున్నది. రాజాజీ, కృపలానీలుగూడ గాంధీజీతో సంప్రతించారు.

గాంధీజీ సాయంత్రం వైస్రాయి భవనానికి వెళ్ళారు. దాదాపు 2½ గంటలసేపు వైస్రాయితో సంప్రతించారు. తిరిగి భంగీ కాలనీకి ఆయన రాగానే ఆచార్య కృపలానీ, సర్దార్ పటేల్‌గార్లు కలుసుకొన్నారు. తిరిగి రేపు ఉదయంకూడ గాంధీ వైస్రాయ సమావేశం జరుగుతుంది.

వీరిద్దరి వైస్రాయి సమావేశం ఈ వారాంతంలో జరుగుతుందని అధికార ప్రకటనలో వుంది.

ఈ రోజు గాంధీ వైస్రాయి సంభాషణలు కేవలం సాధారణమైనవనీ, ఇంకా రెండు మూడురోజులు సాగవచ్చునని అభిజ్ఞులంటున్నారు.

'పీపుల్' పత్రిక కట్టుకథ

వెంటనే స్వతంత్రప్రభుత్వం ఏర్పరిస్తే భారతదేశం బ్రిటిషు సామ్రాజ్యంలో ఉండేందుకు అంగీకరిస్తామంటూ నెహ్రూ అట్లీకి ఒక కొత్త ప్రతిపాదన చేసినట్టు 'ది పీపుల్' అనే లండన్ పత్రికలో వార్త పడింది. దానికి మన పత్రికలు విపరీతమైన ప్రాముఖ్యత నిచ్చాయి. బ్రిటిష్‌వారి అర్థంలేని ప్రచారానికి దోహదమిచ్చాయి.

ఈ 'పీపుల్' పత్రికలోని వార్త విషయమై పండిత నెహ్రూను అడగగా "అదొక అర్థంలేని ఊహాగానం" అని అన్నాడు.

బ్రిటిష్ ఉచ్చు తగిలించాలని నరేంద్రుల కుతంత్రం

భోపాలు నవాబు ఉపన్యాసం

బొంబాయి, మార్చి 31.

నరేంద్రమండలి సలహాకమిటీ సమావేశం జరిగింది. ప్రధాన రాజకీయపక్షాలు, సంస్థానాధిపతులు కలిసి ఒక రౌండుటేబుల్ సమావేశం జరపాలంటూ భోపాలు నవాబు సూచించాడు.

సంస్థానాధిపతుల విచ్ఛిన్న చర్యలన్నీ ఈ నరేంద్రమండలి అధ్యక్షుడు భోపాలు నవాబు ఉపన్యాసంలో ప్రతిబింబించాయి.

ఎలాగైనా బ్రిటిష్ ప్రణాళిక ఉరిత్రాడును భారత ప్రజలకు తగిలించాలన్న సామ్రాజ్యవాదుల ప్రయత్నానికి వారికి దాసులైన సంస్థానాధిపతులు పూర్తిగా వత్తుంకట్టి పాయపడుతున్నారు. తమ అస్తిత్వానికి, విరంకుశ చర్యలకు బ్రిటిష్ పీరంగులే ఆధారమని వీరికి తెలుసు. కాబట్టే ఎలాగైనా బ్రిటిష్ సామ్రాజ్యాన్ని చిరస్థాయిగా ఉండాలని వీరి పట్టుదల.

ఏదో ఒక విధమైన కేంద్ర ప్రభుత్వం అవసరమేనంటూ, ప్రధాన పక్షాలమధ్య సమాధానం కుదిరితీరాలని భోపాలు నవాబన్నాడు. ఆ సమాధానం స్వతంత్ర సాధనకు కాదు; బ్రిటిష్ కేబినెట్ ప్రణాళికను అమలు జరపడానికట. రెండుపక్షాలకు రాజీ అంటూ తామే చీలికలు పెడుతూ, స్వతంత్రానికి అదే అడ్డంకని సామ్రాజ్యవాదులు చిరకాలంనుంచి పాటపాడుతునే ఉన్నారు.

బ్రిటిష్ ప్రణాళికను సంస్థానాధిపతులొక్కరే తు. చ. తప్పకుండ అనుసరిస్తున్నారని, ఆ ప్రణాళికను చెడగొట్టే ఏ ప్రయత్నంలోను తాము చేరమని భోపాలునవాబన్నాడు. అంటే బ్రిటిష్‌వారి ప్రజాతంత్ర విరుద్ధమైన గ్రూపింగులకు, దేశవిచ్ఛిత్తికి ఒప్పుకుంటేనే [illegible] రాజ్యాంగసభతో సహకరిస్తామని [illegible]న్నారు.

అదే [illegible]జనవరిలో సంస్థానాధిపతులొక తీర్మానం చేశారు. అందులో సంస్థానాధిపతులకు సర్వస్వతంత్ర ముండాలని ఒక దుర్మార్గపు [illegible] తయారుచేశారు. ఆ తీర్మానం అంతటినీ ఒప్పుకోవాలే గాని, కొన్నిటినిమాత్రం ఒప్పుకుంటే కుదరదని కూడ అతను విచ్ఛిన్నపాత్రను వెల్లడించాడు. ఈ విరంకుశ ప్రభువులకు సర్వస్వతంత్రం, సంస్థానపాలన విషయాల్లో స్వతంత్రం, సంస్థాన ప్రాదేశిక హక్కు ఇలాంటివాటి కన్నిటికి రాజ్యాంగపరిషత్ ఒప్పుకోవాలని పట్టుదలగా మనికూడ ఆయన అన్నాడు.

రాజ్యాంగపరిషత్‌లో ఆవిరునమాత్రమే తాము చేరతామని, బ్రిటిష్ ప్రణాళికను తుచ తప్పక అమలుపరుస్తామని మరీ మరీ నొక్కి చెప్పాడు.

బికనీర్ మహారాజా తాము ఇప్పుడు రాజ్యాంగ సభలో చేరకపోతే ఇతరులు అపార్థంచేసుకుంటారన్నాడు. డుంగర్‌పూర్ రాజా ఇప్పుడు తమ నిర్ణయాన్ని మార్చుకోవలసిన అవసరంఎందుకొచ్చిందో తెలియ లేదని చెప్పాడు.

రాజ్యాంగ సభలో చేరి విచ్ఛిన్నం చేయాలని కొందరు, చేరకనే చేదామని కొందరు

గ్వాలియర్, బికనీర్ దివానులు తమ కోరికలకు, చేరినంగం ప్రతినిధులన్న రాజీకి, రాజ్యాంగసభ అంగీకరించి తీర్మానించేవరకు తాము రాజ్యాంగసభకు చేరనక్కరలేద న్నారు.

ఉదయపూర్ దివాను ఇలా షరతుపెడితే తాము దేశీయ అభివృద్ధిని అరికడుతున్నట్లు భావిస్తారన్నాడు. డుంగర్‌పూర్ రాజా అడ్డు వచ్చి స్వతంత్రం తమకూ కావాలన్నాడు.

ఇంతకూ వీరు సభలో చేరినా చేరక పోయినా స్వతంత్ర విఘాతకులుగానే పని చేస్తారు. వీరితో రాజీ చేసుకొని దేశంలోని అయిదోవంతు భూభాగాన్నిదాస్యశృంఖలాల్లో బంధించి ఉంచడం విపరీతహాని కారణం.

సంస్థానాలు నిర్మూలనమై, భారతదేశమంతా స్వతంత్రమయ్యేదాకా ముక్తిలేదు.

ఇండోనీషియా ప్రధాని ఢిల్లీ ఆగమనం

రేపు అఖిలాశియాసభలో ఉపన్యసిస్తారు

న్యూఢిల్లీ, మార్చి 31

ఇండోనేషియాప్రధాని, విదేశాంగమంత్రి డాక్టరు సుల్తాన్ షారీర్ యివ్వాళ అర్ధరాత్రివేళ విమానంలో ఢిల్లీచేరారు. విమానాశ్రయమువద్ద పండితనెహ్రూ, డాక్టర్ షరీరసతి, అఖిలాశియా మహాసభకు విచ్చేసిన ఇండోనీషియా ప్రతినిధులు డాక్టరు షరీర్‌కు స్వాగతం ఇచ్చారు.

డాక్టరు షరీర్‌వెంట ఇండోనీషియా విద్యా, ఆరోగ్య, ఆహారశాఖల మంత్రులు కూడా వచ్చారు.

మన రెండు దేశాల హృదయాలు ఒక్కటే

డాక్టరు షారీరు అభిభాషణ

కలకత్తా, మార్చి 31

ఇండోనీషియా ప్రధాని డాక్టరు షరీర్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ యిలా అన్నాడు:

"మన రెండు దేశాలమధ్య ప్రాచీనకాలంనుండి ఉన్న సన్నిహిత సంబంధం మళ్ళీ భవిష్యత్తులో మొలకలెత్తుతుందనిఆశిస్తున్నా. మనిద్దరి హృదయాలు కలిసిఉన్నాయి. మన రెండు దేశాలమధ్య ఎన్నివేలమైళ్ళుఅంతరం ఉన్నప్పటికీ మనమైత్రిని ఆటంకపరచలేవు."

ప్రధాని ఇంక మాట్లాడుతూ 18 సంవత్సరాల తర్వాతనే తాను మొదటిసారిగా తనదేశం వదిలివచ్చానన్నారు.

"మా స్వతంత్ర హక్కును గుర్తించిన తరువాత పరాయిదేశం ప్రత్యేద్యోగులు వెళ్ళడం ఇదే మొదటిసారి. ఇండోనీషియాలో జాతీయ చైతన్యం అంకురించిన తరవాత భవిష్యదభివృద్ధికొరకు భారతదేశం వైపు చూస్తున్నాం."

డాక్టర్ షారీర్ అఖిల ఆశియా మహాసభలో రేపు ఉపన్యసిస్తారు.

వీట్‌నామ్ పోరాటానికి ప్రపంచ యువజనుల సానుభూతి

న్యూఢిల్లీ, మార్చి 28

ఢిల్లీలో జరుగుతూన్న అఖిల ఆశియా మహాసభకు వచ్చిన 27 ఆశియాదేశాల యువజన ఉద్యమాలప్రతినిధులూ, ప్రపంచ యువజన సమాఖ్య తరఫున అంతకుక్రితమే ఇండియాకు వచ్చిన ఫ్రాన్సు, డెన్మార్కు, రష్యా, యుగోస్లావియా ప్రతినిధులూ కలిసి ఈవేళ ఒక ప్రకటన చేశారు. వీట్-నామ్ ప్రజలు సాగిస్తున్న పవిత్ర స్వాతంత్ర్య పోరాటంపట్ల ప్రపంచయువకుల సంపూర్ణ సానుభూతిని, సంఘీభావాన్ని ఈ ప్రకటన వెల్లడిచేస్తూంది. దురాక్రమణ యుద్ధాన్ని వెంటనే ఆపవలసిందనీ, డాక్టరు హో-చి-మిన్ ప్రభుత్వంతో తిరిగి సంప్రతింపులు ప్రారంభించాలనీ ఈ ప్రకటన కోరింది. ఫ్రెంచి యువకులు ఈ విషయంలో ప్రత్యేక ఆందోళన జరపాలని కోరింది.

బాధ్యతాయుత ప్రభుత్వం కావాలి

కాశీ సోషలిస్టుపార్టీ ప్రదర్శనం

బెనారెస్, మార్చి 31

కాశీ సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలని సోషలిస్టుపార్టీ హరతాళ్, పెద్దప్రదర్శనం జరిపింది. పెద్దఊరేగింపు కూడ జరిపి, సంస్థాన ప్రజామండలికి తమ స్వతంత్రవాంఛను ప్రజలు తెలిపారు.

30 వేల కార్మికుల సమ్మె

అరెస్టులు, లాఠీఛార్జి

మద్రాస్ బకింగ్‌హాంమిల్లు సమ్మెకు సానుభూతి

మద్రాసు, మార్చి 31

బకింగ్‌హామ్ కర్నాటక్ మిల్లు కార్మికుల సమ్మెకు సానుభూతిగా మద్రాసు కార్మిక వర్గం చేయదలచిన ఒకరోజు సమ్మె జయప్రదంగా జరిగింది. ఏవో కొన్నిచోట్ల రాళ్ళు రువ్వడం, టెలిఫోను వైర్లు కత్తిరించడం తప్ప మొత్తంమీద మద్రాసు కార్మికుల సర్వవ్యాప్త సమ్మె శాంతియుతంగా ముగిసింది.

సమ్మె జరపవద్దని ప్రధానమంత్రి పత్రికా ప్రకటనలద్వారా, రేడియో ప్రసంగంద్వారా కోరినప్పటికీ 30000 మందికి పైగా కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. 14000 మంది బకింగ్‌హామ్ కర్నాటకమిల్లు కార్మికులు పెరంబూర్, యం. యస్. యం. రైల్వేలోకో ఇంజన్ వర్కుషాప్‌లో, 6000 మంది రైల్వే కార్మికులు, మునిసిపల్ కార్మికులు, బస్సు కార్మికులు పాల్గొన్నారు.

ఈ సందర్భంలో జరపదలచుకొన్న కార్మిక ప్రదర్శనాలు, బహిరంగసభలు పోలీసులు నిషేధించడం వలన జరుగలేదు.

పోలీసుల బందోబస్తు

ప్రభుత్వం నగరంలో ఉన్న పోలీసు నంతటిని సమీకరించారు. అన్ని రోడ్లమీద ముఖ్యమైన కేంద్రాలలో సాయుధ రిజర్వు, మిలిటరీ పోలీసును, మలబారు స్పెషల్ పోలీసును కాపలాపెట్టారు. ఇతర జిల్లాలనుండి ఆఫీసర్లను సహాయం కొరకు రప్పించారు. రోడ్లవెంట సాయుధ పోలీసులు, [illegible] టోపీల పోలీసులు గస్తీ తిరిగారు.

ట్రాములన్నీ పూర్తిగా నిలిచిపోయాయి. ఉదయం బస్సులన్నీ ఆగిపోయాయి. [illegible] టాక్సీకార్ల డ్రైవర్లుకూడా సమ్మెలో పాల్గొనడమువలన టాక్సీకార్లు ఆగిపోయాయి. సాయంత్రం కొద్దిబస్సులుమాత్రం పోలీసుల రక్షణతో నడచాయి.

పోలీసు లాఠీచార్జి

ఉత్తరమద్రాసులో మిల్లుప్రదేశంలోరోడ్లవెంట ఉన్న పెద్ద జనసమూహం టెలిఫోను వైరులు తెంచుతున్నారని పోలీసువారు లాఠీ ఛార్జి చేశారు. అల్లరిచేశారని, బలవంతముగా దుకాణాలను మూయించారని, రాళ్ళు రువ్వారనే సాకులతో పోలీసులు 22మందిని అరెస్టు చేశారు.

చూళై, పరశువాకం, పెరంబూరుదారులన్నిటినా బజారు, కార్పొరేషన్ కొన్నిభాగాలలో పూర్తి హర్తాళ్ జరిగింది. చాల షాపులలో 'ఈరోజు అమ్మకంలేదు' అనే బోర్డులు అంటించి ఉన్నాయి.

నగర ఉత్తరభాగాన ఉన్న దాదాపు అన్ని వర్కుషాపులు, ఫ్యాక్టరీలు, మోటారుషెడ్లలో ఉన్న వర్కుషాపులు పనిచేయలేదు. కొంత మంది వర్కుషాపు యజమానులు కార్మికులకు శెలవు యిచ్చివేశారు.

హార్బరులోను, ఉప్పుకొఠారులలోను పని చేసే బండ్లవాండ్లుకూడా సమ్మెలో పాల్గొన్నారు.

టాంకులు, సాయుధ మోటార్లు కలకత్తా వీధులలో గస్తీ తిరుగుతున్నాయి

ప్రజోపసర శాఖలకు గూండాలనుండి రక్షణమాత్రం లభించడంలేదు

కలకత్తా, మార్చి 31

కలకత్తా వుత్తర భాగంలోని వీధులలో టాంకులు, సాయుధమోటార్లు గస్తీ తిరుగుతున్నాయి. కాని, వీనివలన ప్రజలకు ఎంత రక్షణ దొరుకుతూందో క్రింది విషయాలు తెలుపుతున్నాయి. రెండురోజులుగా నిలిచిపోయిన బస్సులు నేడు తిరిగి వీధులలో కదులుతున్నాయి. కాని, గూండాలనుండితగు రక్షణలేదనీ, రెండు రోజులలో ఆవిషయమై శ్రద్ధతీసుకొనకపోతే మరలపూర్తిగాబస్సులు నిలుపవలసి వస్తుందనీ రహదారి కార్మికులు తీర్మానించారు.

మునిసిపల్ కార్మికులకుకూడ ఇంతవరకు దుర్మార్గులనుండి రక్షణ యీయబడలేదు. "హిందూముస్లిం ప్రజానీకానికంతకు సమానంగానే సేవచేస్తూన్న మునిసిపల్ కార్మికుల మీద నగరంలో అనేకచోట్ల దౌర్జన్యాలు జరుగుతున్నాయి. ఒక కార్మికుడు మరణించాడు కూడా. ఇది వెంటనే నిలవకపోతే పట్టణారోగ్య విషయం గట్టిదెబ్బ తింటుందని కలకత్తా కార్పొరేషన్ కార్మికుల యూనియన్ తీర్మానించింది.

పోలీసులు, మిలిటరీ కర్ఫ్యూలు పరిస్థితులను చక్కబెట్టడానికి ఎంతమాత్రమూ తోడ్పడ్డంలేదని చెప్పడానికి పైరెండు విషయాలు చాలు.

సోమవారంనాడు కలకత్తాలో కత్తిపోట్ల వలన 7 గురు మరణించారనీ, 43 మంది గాయపడ్డారనీ అధికారవార్తవలన తెలుస్తూంది.

కేరళ కార్మిక నాయకుని అరెస్టు

కలకత్తా, మార్చి 31

కేరళరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ కుమారన్‌ను మలబారు పోలీసులు ప్రజారక్షణ చట్టం కింద అరెస్టుచేసి, వేలూరు జైలుకు తీసుకుపోయారు.

యు. పి. లో ప్లేగువలన 1450 మంది మరణం

29 జిల్లాలలో వ్యాధివ్యాపించింది

లక్నో, మార్చి 28

మార్చి 22 వరకూ యునైటెడ్ ప్రావిన్సెస్‌లో ప్లేగువలన 1450 మంది మరణించారు. ప్లేగు 29 జిల్లాలకు వ్యాపించింది. 7 జిల్లాలలోతప్ప మిగతా జిల్లాలలో వ్యాధి వుధృతం ఇప్పుడు తగ్గుతూవున్నట్లు తెలుస్తూంది.

రాజకీయ ఖైదీల కనీసకోర్కెలు బలపర్చండి

రైతు, కార్మిక వీరులను రాజకీయ ఖైదీలుగ గుర్తించాలి

మద్రాసు రాష్ట్రంలో నేడు కమ్యూనిస్టు [illegible]లు, రాజకీయ ఖైదీలు మొత్తం [illegible] 2500 మంది జైళ్ళలో మ్రగ్గు[illegible]న్నారు. వీరిలో తమిళ, ఆంధ్ర, కేరళ [illegible]లకు చెందినవారు ఉన్నారు.

దేశభక్తి నేరమట

[illegible]

కార్మికులకు కూలీలకు చక్కని జీవితాన్ని కల్పిస్తామనీ, జమీందారీ విధానాన్ని తొం[గి]ంచి రైతుల బాధలు తొలగించుతామనీ, బ్లాకుమార్కెట్టును నిర్మూలించి, ప్రజలందరికీ తిండి, గుడ్డ అందించుతామనీ ఎన్నికలలో ఎన్నెన్నో వాగ్దానాలుచేసి, ప్రజాపీడకులకు [illegible]

డిటెన్యూల కోర్కెలు

[illegible]

భాష్యంగారి వింత ప్రవర్తన

[illegible]

అర్థంలేని ఆరోపణలు

[illegible]

రైతు - కార్మిక ఖైదీలస్థితి

[illegible]

కనీస కోర్కెలు

(1) డిటెన్యూలకు కనీసం అద్వయిజర్ల ప్రభుత్వం యిచ్చినట్లుగా రోజుకు రు. 1-14-0 అలవెన్సు యివ్వాలి.

(2) సంవత్సరానికి రు. 60 దట్టల అలవెన్సు యివ్వాలి.

(3) ఇంటి వ్యవహారాలను చక్కబెట్టుకోడానికి అవసరమైనపుడు పెరోలుపై విడుదలచేయాలి.

(4) జి. ఒ. నెం. 3752 ప్రకారం కార్మిక, రైతు ఉద్యమాలలో అరెస్టుచేయబడిన వారందరినీ రాజకీయ ఖైదీల తరగతిలో చేర్చాలి.

(5) రాజకీయ ఖైదీలందరికీ లీగల్ (నిషేధింపబడని) పుస్తకాలు, పత్రికలు అన్నీ యివ్వాలి.

(6) డిటెన్యూల, రాజకీయఖైదీల కుటుంబాలకు అలవెన్సులు యివ్వాలి.

తున్నారు. పత్రికలు పుస్తకాలు ఇవ్వనందున మానసికంగా అవస్థ పడుతున్నారు.

రైతు-కార్మిక పుద్యమాలలో శిక్షింపబడిన వారందరినీ రాజకీయఖైదీలుగా పరిగణించమని కోరితే, భాష్యంగారు మీకు దౌర్జన్య [illegible]

చూస్తూ ఊరుకుంటారా? ఐక్యకంఠంతో, మా బిడ్డలను మానవులవలె చూడమని కాంగ్రెసు మంత్రులను అడగండి. వీరు కోరిన కనీసకోర్కెలను అంగీకరించబడే వరకూ కంటిమీద రెప్పవేయకండి. [illegible]

కుటుంబ అలవెన్సు

[illegible]

మైకాగని మానేజరు దుండగాలు

యజమానుల మద్దతు

గూడూరు, మార్చి 2[illegible]

[illegible]

రాష్ట్రఫ్యాక్టరీ కార్మికుల రాయబారం

బెజవాడ, మార్చి 31

[illegible]

ఆంధ్రమహాసభ ప్రత్యేక సమావేశం

మద్రాసులో, ఏప్రిల్ 4, 5 న

మద్రాసు, మార్చి 30

[illegible]

చిలకలూరిపేట కార్మిక నాయకులను చీకటికొట్లలో నిర్బంధం

నర్సారావుపేట జైల్లో అమానుష పరిస్థితులు

నరసరావుపేట, మార్చి 30

చిలకలూరిపేట సమ్మె సందర్భంలో ఇప్పటివరకు అరెస్టు చేయబడిన 36 మంది (ఇందులో స్త్రీలు 14) మీద, పోలీసు సబ్ ఇనస్పెక్టరు చేసిన కాల్పులు సమర్థించుకునేందుకు, దొమ్మీ, హత్యానేరములు మోపటానికి ప్రయత్నించుతున్నారు. వీరందరిని గాలి, వెలుతురులేని, ఇద్దరికికూడ సరిపోని గదుల్లో 8, 10 మంది చొప్పున కుక్కు[తు]న్నారు. [illegible]

"కూలి పెంపుదలకోసం అనేకసార్లు సంప్రదింపులు జరిపి విఫలమై సమ్మెచేస్తున్న చిలకలూరిపేట కార్మికులపై తుపాకులు కాల్చడం, ప్రజలందరూ ఖండించవలసిన విషయం, ఇందులో అనేకమంది స్త్రీలకుకూడా గాయాలు తగిలాయి. పొగాకు మిల్లులలో పనిచేస్తున్నవారిలో అధిక సంఖ్య స్త్రీలు. ఒక కార్మిక స్త్రీపై రాత్రంగా బూటుగాలితో తన్ని, ఆమెగర్భస్రావానికి కారణమైన సబ్ ఇన్‌స్పెక్టర్, యీ కాల్పులు కాల్చడం గమ[illegible]

రాష్ట్ర ఫ్యాక్టరీ కార్మిక నాయకుని ఖండన

బెజవాడ, మార్చి 31

[illegible]

రాజమండ్రి పొగాకు కార్మికుల ఖండన

రాజమండ్రి, మార్చి 29

[illegible]

రాష్ట్ర మహిళా సంఘ అధ్యక్షురాలి ఖండన

బెజవాడ, మార్చి 30

[illegible]

పశ్చిమగోదావరిజిల్లా యువజన మహాసభ

తాడేపల్లిగూడెంలో ఏప్రిల్ 14 నుండి 17 వరకు

తాడేపల్లిగూడెం, మార్చి 24

పశ్చిమగోదావరిజిల్లాలో యువజన మహాసభ తాడేపల్లిగూడెంలో ఏప్రిలు 14, 15, 16, 17 తేదీలలో జరుగును. చిటగాంగ్ విప్లవవీరుడు కామ్రేడ్ అంబికాచక్రవర్తి మహాసభను ప్రారంభించెదరు. (అంబికా చక్రవర్తి 28 సంవత్సరాలు జైలుజీవితము గడిపిన యోధుడు. 1933 లో చిటగాంగు ఆయుధ కర్మాగార దోపిడీకేసులో మరణశిక్ష విధించబడి, అప్పీలులో యావజ్జీవ ద్వీపాంతరవాస శిక్షను అండమానులో అనుభవించి 6 నెలల క్రితము విడుదల అయిన ప్రఖ్యాత విప్లవవాది.)

14 వ తేదీనుండి చెడుగుడు, బాడ్మింటను మొదలగు ఆటల పోటీలు జరుగును. 16 వ తేదీ రాత్రి వివిధ కళాకారుల మధ్య విచిత్రవేషాలు, ఏకాంకనాటికలు పోటీలు జరుగును. 17 వ తేదీ రాత్రికి వుపన్యాసములు, నాజరు బుర్రకథ వుండును. సోవియటు చిత్ర ప్రదర్శనము, సంగీత, చిత్రకళా పోటీలు వుండును. ఆహ్వానసంఘము ఏర్పడి చురుకుగా పనిచేస్తూ రు. 400 లు వసూలు చేసింది. పోటీలలో పాల్గొనువారు ఏప్రియలు 8 వ తేదీలోగా జిల్లా యువజనసంఘ ఆఫీసు తాడేపల్లిగూడెంకు, ప్రవేశ రుసుముతోసహా తెలియపర్చాలి - అని జిల్లాయువజనసంఘ అధ్యక్షుడు పిన్నా వెంకటరత్నం వ్రాస్తున్నారు.

గుంటూరుజిల్లా మహిళాసంఘ ఖండన

గుంటూరు, మార్చి 27

[illegible]

అధ్యక్షుని అక్రమాలను అధికార్లు ఆపుచేయాలి

కోనవరం, మార్చి 30

5—3—47 వ తేదీన ఒకరియిల్లు కాలుచుండగా ఆ ప్రక్కనేయున్న కోపరేటివ్ అధ్యక్షుని యింట్లో 1 గ్రోసు అగ్గిపెట్టెలు, 2 బస్తాల పంచదార 6 బస్తాలబియ్యం గ్రామస్తులుచూచి మరుసటి ఉదయమే వచ్చిన భద్రాచలం తాలూకా సహాసీల్దారుకు రిపోర్టు చేస్తే ఆయన పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరుకు అవుసరమైన చర్యతీసుకోమని వ్రాశారు. 2 రోజుల తర్వాత ఎవరూ కలుగచేసుకోలేదని [illegible] యింత వరకూ కలుగచేసుకోలేదు.

ఈ నెలలో స్టోర్సుకు వచ్చిన అగ్గిపెట్టెల పంపకంలో అహార కమిటీ అధ్యక్షుడు కూడా కలిసి స్టోర్సులో పేర్లుపెట్టిన కొద్దిమందికి మాత్రమే డజనకొద్దీ యిప్పించి మిగతవారికి లేకుండా చేశారు. [illegible]

రాష్ట్ర జట్టు, బండ్ల కార్మిక సంఘ సభ

రాజమండ్రిలో, ఏప్రిల్ 12 న

[illegible]

తూ॥ గో॥ జిల్లాచేనేత పారిశ్రామికులకు గమనిక

రాజమండ్రి, మార్చి 27

[illegible]

తప్పిపోయినది

రు. 450 విలువగల గిత్తదూడ

[illegible]

చెరువు బంజర్లు వేలం వేయరాదు

ఏలూరు తాలూకా రైతు కూలీల ఆందోళన

ఏలూరు, మార్చి 28

గతనెల రెండవ వారంలో వీరమ్మకుంట, పెదపాడు, పాతపెదపాడు గ్రామములో రైతుసంఘ యాజమాన్యాన పూరేగింపులు, బహిరంగసభలు జరిగినవి.

అప్పారావుపాలెం, దుగ్గిరాల, ముప్పర్రు, క్రొత్తగూడెం, పెదమాలపల్లిలో వ్యవసాయ కూలీ సంఘ యాజమాన్యాన కూడా సభలు జరిగినవి.

జమీందారీ విధానం పూర్తిగా నష్టపరిహారంలేకుండా రద్దుచేయాలనీ, ప్రస్తుత సంస్కారచట్టాన్ని రైతుసంఘ సూచనలతో సవరించాలనీ, ధాన్యం ధర విషయంలోనూ, ధాన్య సేకరణలోనూ జరుగుతూవున్న అన్యాయాలను తొలగించాలనీ, కౌళ్ళ తగ్గింపు శాసనము కూలీ నిర్ణయశాసనమూ, వ్యవసాయకూలీలకు వుచితంగా యిండ్లసౌకర్యము విద్యాసౌకర్యం కలిగించాలని తీర్మానములు చేయబడినవి.

దెందులూరు, సోమవరప్పాడు, సీతంపేట గ్రామములకు క్రొత్త కాల్వ త్రవ్వట మూలంగా పేద్యానికి వస్తున్న చెరువుల బంజర్లను వేలంవేయక వ్యవసాయ కూలీలకు స్థానిక మాజీసైనికులకు వుచితంగా యివ్వాలని ప్రభుత్వమును కోరుచూ తీర్మానములు చేయబడినవి. ప్రజారక్షణ ఆర్డినెన్సును రద్దుచేసి నాయకులను వెంటనే విడుదలచేయాలని కూడా తీర్మానములు చేశారు. పై సభలలో కామ్రేడ్ అన్నే వెంకటేశ్వరరావు, తంత్రి మధ్వారావుగారలు వుపన్యసించారు.

గత నెల 23 వ తేదీన అలుగులగూడెంలో జరిగిన ఏలూరు తాలూకా వ్యవసాయ కూలీ ప్రతినిధుల సమావేశంలోకూడ పై తీర్మానాలు అంగీకరించబడినాయి. ఈ సభకు నేతల వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. కోండ్రు మధ్వారావుగారు వ్యవసాయ కూలీల పరిస్థితిని వివరించారు. తీర్మానాల అనంతరం కొత్త కార్యవర్గం ఎన్నుకోబడింది.

[illegible] వల్లభనేని నారాయణరావుగారు[illegible] రైతుని రులవుచేశారు.

తర్వాత అబద్ధపు రిపోర్టులన్నీ ఉపసంహరించుకోకపోతే వారిమీద కేసులు పెడతామని జమీందారు ముఠాను డి. యస్. పి. బెదిరించారు. రైతులకు న్యాయం కలిగిస్తానని హామీయిచ్చారు. అక్కడేవున్న చంద్రమౌళి వగైరా జమీందారీముఠా [illegible] చల్లగా యిళ్ళకు జారుకున్నారు.

గాజుల్లంక రైతులపై అబద్ధపు రిపోర్టులు

డి. యస్. పి. విచారణ

చల్లపల్లి, మార్చి 29

[illegible]

ఎస్టేట్లలో శిస్తువసూళ్ళు ఆపుచేయాలి

బెజవాడ, మార్చి [illegible]

కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శి [illegible] మర్లపూడి వెంకట సీతారామా[illegible] క్రిందిప్రకటన చేస్తున్నారు:

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులో [illegible] 1956 ఫసలీనుండి సెటిల్‌మెంటు [illegible] నిర్ణయించిన ప్రకారం 1801 నాటి [illegible] చెల్లించవలసి వుంటుంది. న్న 1956 [illegible] పూర్వంవున్న బకాయి వసూళ్ళ విషయంలో యీ అక్టు అమలులోకి వచ్చినవాడు [illegible] రూపంగాగాని, డిక్రీరూపంగాగాని, [illegible] గాకుండా నిలచివున్న బకాయీ[illegible] తాత్కాలికంగా ఆపివేయబడుతాయి. [illegible] మాత్రంగాను సెటిల్‌మెంటు నిర్ణ[illegible] ప్రకటింపబడిన తరువాత 1801 నాటి [illegible] సమసరించి యీ బకాయీలన్నీ వసూ[illegible] చేయబడుతాయి" అని వుంది. [illegible] 1956 ఫసలీ హొంలిస్తుంతాయీలు, డిక్రీ[illegible] అన్నీకూడా 1801 నాటి విస్తునిర్ణయం ప్రకారం వసూలుకావాలి. [illegible] వుంది. ఈ ప్రకారం విస్తువసూళ్ళు ఆపు చేయాలనే అభిప్రాయం రైతాంగంలో వుంది. అలా వుండటం న్యాయము, చట్టసమ్మతము.

అయితే తరతరాలుగా పట్టరిక్తావున్న అవకాశాలుకూడా రైతు పొందకుండా కోర్టులలో దట్టానికి చిట్టలుపొతవడం జమీందారులకు [illegible] [illegible]

దురాక్రమణ వ్యూహాలకు గ్రీసు వేదిక అయింది

ట్రూమన్ ప్రకటనపై మార్షల్ టిటో

బెల్‌గ్రేడ్, మార్చి 31

ఈ వేళ యుగోస్లావియా పార్లమెంటులో ఉపన్యసిస్తూ ప్రధాని మార్షల్ టిటో, అమెరికా దురాక్రమణ విధానాన్ని తీవ్రంగా ఖండించారు.

"అమెరికా తోడ్పాటుతో గ్రీసు, సామ్రాజ్యవాదుల దురాక్రమణ వ్యూహాలకు వేదికగా మారిపోయింది. ఇది ప్రపంచశాంతికి చాల ప్రమాదకరం కాగలదు.

"ఈనాడు ప్రపంచం రెండు శిబిరాలుగా చీలిపోయింది. తూర్పుయూరపులోని మానవ ప్రజారాజ్యాలు, బ్రిటన్ అమెరికా మొదలయిన దేశాలలోని ప్రజాతంత్రవాదులైన ప్రజాసామాన్యమూ ఒక పక్షం. ఈ పక్షం సుస్థిర శాంతిని అభిలషిస్తూంది.

"రెండవ పక్షం అతి స్వల్పసంఖ్యాకులే అయినా, శక్తివంతులయిన సామ్రాజ్య దురహంకారులు" అని టిటో వివరించారు.

సోవియటుతో మైత్రికి కారణం

యుగోస్లావియా సోవియటు చేతిలో కీలుబొమ్మగా పనిచేస్తూంది అని బ్రిటన్, అమెరికాలు చేస్తున్న విమర్శను టిటో తీవ్రంగా ఖండించారు.

"మన స్వాతంత్ర్యానికి ముప్పు తలపెట్టని పెద్ద రాజ్యం ఈనాడు ఒక్క సోవియటే. అగ్రరాజ్యాల్లో ఈనాడు శాంతి అనేమాట ఎక్కడైనా వినిపిస్తూంది అంటే అది ఒక్క సోవియటులోనే. అందువల్లనే యుగోస్లావియా సోవియటుతో కలిసిమెలిసి పోతూవుంది" అని టిటో స్పష్టంచేశారు.

యుగోస్లావియాప్రజలు కరువుతో అలమటిస్తున్నా, ప్రభుత్వం ఆహార పదార్థాలను జెకోస్లోవేకియా మొదలైనదేశాలకు అమ్మింది అని బ్రిటన్, అమెరికాలు సాగిస్తున్న ప్రచారం వట్టి అసత్యమన్నారు.

ఇటలీ శాంతి ఒడంబడిక బలవంతంగా రుద్దినదే అని విమర్శించారు. కాని శాంతి స్థాపనకూ, ఇటలీతో తిరిగి సత్సంబంధాలను నెలకొల్పుకోడానికి అవకాశాలు కలిగిస్తున్నది కాబట్టి, యుగోస్లావియా దానిపై సంతకం పెట్టిందన్నారు.

ప్రపంచం కోరుతున్నది సౌభ్రాతృత్వం కాని, అమెరికా దండయాత్రకాదని వాలెస్

న్యూయార్కు, ఏప్రిల్ 1

లోగడ రూజ్వెల్టుక్రింద ఉపాధ్యక్షుడుగా ఉండిన హెన్రీవాలెస్, గ్రీసు టర్కీలను గురించి ఏర్పాటుచేయబడిన సభలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"కరువు కాటకాలతో అలమటిస్తూ, మూడవ యుద్ధపిపాసులపన్నాగాలతో అందోళన పడుతూన్న ప్రపంచ ప్రజానీకం ఈనాడు కోరుతున్నది విశ్వమానవ సౌభ్రాతృత్వం. అంతేగాని, కమ్యూనిజం అనే బెదురుచూపి, అమెరికా సామ్రాజ్యవాదులు సాగించదలచిన దండయాత్రలు కాదు.

"ఈనాడు ప్రపంచశాంతిని ప్రసాదించగలది ఒక్క మిత్రరాజ్యసమితే. గ్రీసు సమస్య ప్రపంచసమస్య. దానిని పరిష్కరించగల అధికారం ఒక్క మిత్రరాజ్యసమితికే ఉంది. టర్కీ సమస్యకూడా అంతే.

"ఈ విషయంలో ట్రూమన్ తీసుకొన్న నిర్ణయం ప్రపంచశాంతికి భంగకరం. ట్రూమనూ, ఆతని పురికొల్పుతూన్న రిపబ్లికన్ వర్గాలూ కోరుతున్నది అమెరికా కొకాకోలాకి కావలసిన మార్కెట్లయితేగాని, గ్రీసు ప్రజల శాంతి సౌఖ్యాలను కాదు.

"శాంతికాముకులందరూ ట్రూమన్ నిర్ణయాన్ని తృణీకరించాలి."

సోవియటుప్రభుత్వాన్ని పడగొట్టడానికి

అటంబాంబునుఉపయోగించాలట

వాషింగ్టన్, మార్చి 31

ట్రూమన్ నిర్ణయంపై అమెరికా శాసనసభ విదేశవ్యవహార ఉపసంఘంలో పరిశీలన ఇంకా సాగుతూంది. ఫ్రేడ్ శావర్ట్జ అనే రిపబ్లికన్ శాసనసభ్యుడు తన అభిప్రాయాన్ని తెలుపుతూ ఇలాఅన్నాడు: "రష్యా వెంటనే ఆయుధవిసర్జన చేయాలి. లేకపోతే అటం బాంబును ప్రయోగిస్తామని అమెరికా రష్యా ప్రభుత్వంతో అచ్చితంగాచెప్పాలి. అవిధంగా రష్యా ప్రభుత్వంలో మార్పుల తేగలం."

డీగాల్ పదవీ వ్యామోహం

ట్రూమన్ ప్రకటన ఫలితం

పారిస్, మార్చి 31

ట్రూమన్ ప్రకటన వివిధదేశాల్లోని అభివృద్ధి విరోధకులకు, అడుగంటిపోతున్న దురాశలను తిరిగిరేకెత్తిస్తూంది. ఫ్రాన్సులో దేశరక్షణశాఖ సహాయమంత్రి హత్యలో దీనిఫలితం కనుపించింది.

ఫ్రాన్సు నియంత అవాలని ఉబలాట పడుతూన్న డిగాల్ ఆశలను కూడా ఈ ప్రకటన తిరిగి రెచ్చగొడుతూంది. నిన్న ఫ్రాన్సులో ఒకచోట ఉపన్యసిస్తూ అతనిలా అన్నాడు: "ఫ్రాన్సు ఈనాడు విచ్ఛిన్నకర మార్గంలో పోతూంది. కాని, ప్రస్తుత పరిస్థితులు అంతమొందే. ఫ్రాన్సు పునరుద్ధరింపబడగల దివసం త్వరలోనే రాగలదు."

అభివృద్ధికర శక్తులు ఈఆటలను సాగనివ్వవు

డిగాల్ ఉపన్యాసాన్ని ఫ్రెంచి సోషలిస్టు పార్టీ ఈవేళ తీవ్రంగా ఖండించింది.

"తన వ్యక్తిగత నిరంకుశ పెత్తనాన్ని నెలకొల్పుకోవడంకోసం డిగాల్ ప్రయత్నిస్తున్నాడు" అని ఒక ప్రకటనచేసింది.

బ్రిటిష్ అధీన జర్మనీలో అకలియాత్రలు

డార్ట్‌మండ్, మార్చి 29

బ్రిటిష్ ఆక్రమిత జర్మనీలో ముఖ్యంగా రూర్ ప్రాంతంలో తీవ్రమైన ఆహార సంక్షోభం ఏర్పడింది. నిన్న రూర్‌లో వివిధ ప్రాంతాలలో లక్షమంది అకలియాత్రలు జరిపారు. ప్రముఖ పారిశ్రామిక కేంద్రమయిన డుస్సెల్‌డార్ఫులో ఇందుమూలంగా జీవనం అంతా కదిలింది.

డుస్సెల్‌డార్ఫ్ నగరంలో ట్రాములు నిలిచిపోయాయి. ఎలక్ట్రిసిటీసప్లై కేంద్రాలు, హోటళ్లు అగిపోయాయి. కోయన్, ఎస్సెన్, ఓబెన్ మొదలయిన ప్రధాన పారిశ్రామిక కేంద్రాల్లోకూడా ఇలాంటిప్రదర్శనలు జరిగాయి.

బ్రిటిష్ అధికారులు సాగిస్తున్న ఆహార సప్లయి విధానాన్ని ఈ ప్రదర్శనలన్నిటిలోను తీవ్రంగా ఖండించారు. నాజీ నిర్మూలన కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలనీ, అసమర్థులయిన ఉద్యోగులను వెంటనే తొలగించాలనీ, వ్యవసాయక సంస్కరణలను సాగించాలనీ ప్రదర్శనల్లో తీర్మానాలు చేశారు.

ఒకచోట ఒక బ్రిటిష్ మిలిటరీ కారును ఆపి, అందులో సవారులు దిగుటకులాగి, తరువాత కారును ప్రక్కనున్న చెరువులో త్రోసివేశారు.

ఈవేళకూడా ప్రదర్శనలు సాగాయి. ముఖ్యమొదటిసారిగా రూర్ బొగ్గుగని కార్మికులు ఈ ప్రదర్శనలో ఈవేళ పాల్గొన్నారు.

బ్రిటిష్ విధానం ఫాసిస్టులకు చక్కని అవకాశాలు కలిగిస్తూంది

బ్రిటిష్ ఆక్రమణ అధికారులు తమఅధీన ప్రాంతాల్లో గుత్తవ్యాపారసంస్థల పెత్తనాన్ని నెలకొల్పడమే ప్రధానంగా పరిగణించారుగాని, ప్రజల ఆపదలను తీర్చగల ప్రజాతంత్ర పునర్నిర్మాణాన్ని గురించి ఆలోచించలేదు. పైగా వెనుకటి నాజీఅధికారులనే ఆహారసప్లయి శాఖల మొదలైనవాటిలో అధికారులుగా నియమించారు. దీని ఫలితంగా కొద్దిరోజుల్లోనే ఈ ప్రాంతంలో ఆహార సప్లయి గందరగోళమైంది. దీనిని సరిచేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం అమెరికాను ఆశ్రయించింది. ఈ పరిస్థితులను అవకాశంగా తీసుకొని అమెరికా బ్రిటిష్ అధీనమండలంలో చొరబడి, ఒక కూటమిగా ఏర్పరచుకుంది. ముఖ్యవ్యాపారయుత ప్రాంతాలున్న సోవియట్ అధీనమండలంతో ఈ కూటమి సంబంధాలు లేకుండాచేశారు, బ్రిటిష్ అమెరికన్ అధికారులు.

దీనంతటిఫలితంగా ఇప్పుడు తిరిగి ఆహారసంక్షోభం ప్రారంభమయింది. మిత్రరాజ్యాలపై అసంతృప్తిని, ద్వేషాన్ని రెచ్చగొట్టి తిరిగి తమ జెండాను ఎగురవేయగల సమయంకోసం ఎదురుచూస్తున్న నాజీవర్గాలకు ఈపరిస్థితులు చక్కని అవకాశం కలిగిస్తున్నాయి.

బ్రిటిష్ సైనిక బిల్లు

లేబరుసభ్యుల వ్యతిరేకత కన్సర్వేటివ్‌ల సమర్థన

లండన్, మార్చి 31

శాంతిసమయంలో కూడా నిర్బంధసైనిక సమీకరణ సాగించడానికి బ్రిటిష్ లేబరు ప్రభుత్వం ఒకబిల్లు పెట్టింది. పార్లమెంటు లేబరుసభ్యుల్లో 80 మందికి పైగా దీనిని వ్యతిరేకించ నిశ్చయించుకున్నారు. బెవిన్ అనుసరిస్తున్న సామ్రాజ్యవాద విధానంలో ఒకభాగమే, ఈబిల్లు అని వీరిలో ఎక్కువ మంది ఖండిస్తున్నారు. వీరికి నచ్చచెప్పి, లోబరుచుకోడానికి అట్లీ నిన్న పార్లమెంటు లేబరుపార్టీ సమావేశం జరిపాడు. క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని బెదిరించాడు. కాని, లాభంలేకపోయింది.

ఈవేళ కామన్సుసభలో చర్చ ప్రారంభమయింది. కార్మికశాఖామంత్రి ఇసాక్సు బిల్లును ప్రవేశపెడుతూ బ్రిటిష్‌సైన్యంలోను వైమానిక, నౌకాదళాల్లోను దేశరక్షణ అవసరాలకు చాలినంతమంది లేరన్నాడు. కాబట్టి ప్రభుత్వ బిల్లును ప్యాసుచేయడం అవసరమన్నాడు.

సోవియటు నెదుర్కోడానికి అవసరమని చర్చిల్

మూడవ యుద్ధపిపాసుల ప్రవక్త చర్చిల్ ప్రభుత్వ బిల్లును బలపరిచాడు.

"లేబరు పార్టీలో నైతికంగా పతనమైపోయినవారినీ, లేంబరు బురఖా వేసుకొన్న కమ్యూనిస్టులను ప్రతిఘటించి, ధైర్యంతో ఈ బిల్లు తెస్తున్నందుకు అభినందిస్తున్నాను.

"లోగడ నాజీ ప్రమాదాన్నెదుర్కోడానికి మేమిలాంటిబిల్లు ప్రవేశపెడితే మీరు వ్యతిరేకించారు. ఈనాడు మరో ప్రమాదం వంచివుస్తుంది: మరో నియంతృత్వం విజృంభిస్తుంది. దాని నెదుర్కోడానికిది అవసరం" అని సోవియటు నుద్దేశించి అన్నాడు.

"బలప్రయోగాన్నే సోవియటు అర్థంచేసుకోగలదు. కాబట్టి మనకు తగినంతబలం ఉండడానికి ఈ బిల్లుఅవసరము" అని మరొక కన్సర్వేటివ్ సభ్యుడన్నాడు.

లేబరు సభ్యులనిశిత విమర్శ

క్రైవ్‌డేవిస్ అనే లేబరుసభ్యుడు ఈబిల్లును సభవారు నిరాకరించాలని ప్రతిపాదిస్తూ ఇలా అన్నాడు:

"ఈబిల్లుతో రష్యాను బెదరగొట్ట జూస్తున్నారా? ఇటువంటి నిర్బంధ సమీకరణ పద్ధతులనమసరించినందుకు జర్మనీ, జపాను ఫాసిస్టు ప్రభుత్వాలేమి ఉద్ధరించినమనమే. దీనినమసరించాలనడం సిగ్గుచేటు.

"నూనె గనులకోసం ఎగబడుతున్న పెట్టుబడిదారీ వర్గాలు తలపెట్టే యుద్ధాల్లో మన యువకులను అహుతి చేయడానికే ఈ బిల్లు ఉపయోగపడుతుంది."

ఇతని ప్రతిపాదనను బలపరుస్తూ ఫ్లోరెన్సు పాటన్ సరి అనే లేబరు సభ్యురాలు ఇలా అంది: ప్రపంచ శాంతిపట్ల లేబరు ప్రభుత్వానికి విశ్వాసం లేకపోవడమే ఈ బిల్లులో కనబడుతూంది."

లిబరల్ పార్టీ వ్యతిరేకత

ఈ బిల్లును నిరాకరించవలసిందని లిబరల్ పార్టీవారు కూడా ఒక ప్రతిపాదన పెట్టారు.

చర్చ యింకా ముగియలేదు.

ఫాసిస్టు నియంత ఫ్రాంకో రాజు వేషం వేశాడు

తనపైపడనున్న శిక్షనుతప్పించుకోడానికిఎత్తు

మాడ్రిడ్, మార్చి 31

స్పెయిన్ ఫాసిస్టు నియంత జనరల్ ఫ్రాంకో, స్పెయిన్‌లో కాథలిక్కు రాచరిక ప్రభుత్వాన్ని నెలకొల్పుతూ ఈవేళ ఒక శాసనం చేశాడు. ఈ శాసనంకింద తనను తానే స్పెయిన్ రాజుగా ప్రకటించుకున్నాడు. ఈ చట్టం ప్రకారం రాజుకి సలహానివ్వడానికి 12 మంది సభ్యులతో 'రాజకార్యవర్గసభ' ఒక టుంటుంది. 'రాజప్రతినిధులసభ' అని ముగ్గురు సభ్యులతో మరొకసభ ఉంటుంది. ఫ్రాంకో చనిపోయినా అతను పనిచేయలేని స్థితికివచ్చినా, అతని స్థానంలో మరొక పాలకుడిని నియమించే పని ఈ రెండవ సభది. ఫ్రాంకో అనంతరం, వెనుకటి రాచకుటుంబంవారిని నియమించడానికే ప్రయత్నించాలనీ, వారిలో అర్హతగలవారు దొరకనప్పుడే ఇతరులను నియమించాలట.

ఈ మార్పు స్పెయిన్‌లో ప్రాచీన సంప్రదాయాల ననుసరించే జరుగుతూందని ఫ్రాంకో అన్నాడు.

పేరులో ఎలాంటి మార్పు ఉన్నా, ఫ్రాంకో ఫాసిస్టు నియంతృత్వంలో ఏలాంటి మార్పూ లేదని ఈ శాసనంగురించి విన్న వారంతా వ్యాఖ్యానిస్తున్నారు.

స్పెయిన్‌లో ఫ్రాంకో ప్రభుత్వం ఉన్నంతకాలం మిత్రరాజ్యసమితికి చెందిన ఏ సంస్థలోనూ స్పెయినుకు ప్రాతినిధ్యం ఇవ్వకూడదని లోగడ అసమితి తీర్మానించింది. ఫ్రాంకో ప్రభుత్వం తొలగిపోవాలనీ, వచ్చే మహాసభలోగా అది జరగకపోతే తగిన చర్యనుగురించి ఆలోచించాలనీ గత సెప్టెంబరులో జరిగిన మిత్రరాజ్యసమితి మహాసభ తీర్మానించింది. బ్రిటన్, అమెరికాలు అడ్డుపడి అంతకన్నా తీవ్రమైన నిర్ణయం జరక్కుండా చేశాయి. కాని, అని ఎంతో కాలం ఫ్రాంకోను కాపాడలేవు. ప్రపంచ ప్రజాతంత్రశక్తులు తనపై తీయనున్న దెబ్బను తప్పించుకోడానికి ఫ్రాంకో ఇలా వేషం మార్చాడు. బ్రిటన్, అమెరికాల ప్రోద్బలంతోనే ఇలా చేశాడని దానికి సందేహంలేదు.

చిలకలూరిపేట కాల్పులపై

ప్రభుత్వం అనధికార విచారణ జరపదట

మద్రాస్, మార్చి 31

నేడు మద్రాస్ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో చిలకలూరిపేట పౌరుల కాల్పులమీద పోలీసుల కాల్పులను గురించి బద్దిష్ సలాంగారు ప్రశ్నించగా పోలీసు మంత్రి సుబ్బరాయన్‌గారు ఈ విధంగా చెప్పారు:

"మార్చి 24 న చిలకలూరుపేటలో 12 తోటాలుకాల్చారు. ఎవరూ చనిపోలేదు. నలుగురు గాయపడ్డారు."

కామ్రేడ్ సిద్ధంమర్రి: ఈ కాల్పులకు పోలీసుఇన్‌స్పెక్టరే కారకుడు. ఆయన గదిలోంచి ప్రజలమీద కాల్చారు.

మంత్రి: ఆ విషయం తెలిసింది. చర్య అనసరమేమో తెలుసుకొంటాను.

కాసుబ్రహ్మానందరెడ్డిగారు: పోలీసులు దౌర్జన్యంగా ప్రవర్తించారని ప్రజల అభిప్రాయం. తప్పుచేసినవారిపై ప్రభుత్వం చర్య తీసుకొంటుందా? ఈ విషయంలో అనధికార విచారణ జరుపరాదా?

మంత్రి: అనధికార విచారణ జరపడానికి ఒప్పుకోను.

ప్రజారక్షణ ఆర్డినెన్సుక్రింద 145 మంది కమ్యూనిస్టుల అరెస్టు

అదే మంత్రి మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ "ప్రజారక్షణ ఆర్డినెన్సు క్రింద 145 మంది కమ్యూనిస్టులను అరెస్టు చేశారనీ, వారిలో 6 గురిని తర్వాత విడిచిపెట్టారు. అరెస్టులకు పూర్వం కమ్యూనిస్టు ఆఫీసులు 36 సోదా చేశారు" అని చెప్పారు. "ఇంకా ఎన్ని వారంట్లు అమలులో ఉన్నాయి?" అని కమ్యూనిస్టు సభ్యుడు అడగగా మంత్రి చెప్పనన్నారు.

"ఆ విషయం చెప్తే వారందరూ అంతర్ధానం అయిపోతారు"ట!

మన్నార్గుడిలో పోలీసు బలగం

మన్నార్గుడిలో జరిగిన రైతు కల్లోలాలు (వీటి యదార్థ విషయం నిన్నటి పత్రికలో శ్రీ శివస్వామిగారి ప్రకటన స్పష్టంచేస్తుంది. సం.) అణచడానికై మన్నార్గుడి, తిరుత్తురైపూండి పట్టణాలలో సాయుధ రిజర్వు దళాలను వుంచామనీ, కలప్పాల్, విక్రపాండిని గ్రామాలలో పోలీసు బొట్ పోస్టుల శాశ్వతికంగా తెరిచామనీ, సాయుధ రిజర్వు మోటారు గస్తీదళాలు సిద్ధంగా వుంచబడ్డాయనీ రైతు సంఘ కార్యక్రమాలమీద 144 సెక్షన్ ప్రకటించారనీ మంత్రివర్యులు చెప్పారు.

ఎస్. నాగప్ప: మిరాశీదార్లు రైతులను హింసించడం వలననే ఆ రగడ ఏర్పడు తూందికాదా?

మంత్రి: మీరు చెప్పింది అంగీకరించలేను. మీరు, మారు కూడ తంజావూరు చాలా దూరం.

మధుర కమ్యూనిస్టు ఖుద్రతేను సందర్భంలో విచారణ జరపడానికి ప్రభుత్వం ఒప్పుకోవడని చెప్పారు.

మార్చి 31తో ప్రస్తుతపు మున్సిపల్ కౌన్సిళ్లురద్దు

మద్రాసు, మార్చి 31

ఇప్పుడున్న రాష్ట్రంలోని నామినేటెడ్ కౌన్సిళ్ళు అన్నీ మార్చి 31 వ తేదీతో రద్దు అవుతాయి. కొత్తగా ఎన్నికలు జరిగేవరకూ, ఆయా మున్సిపల్ కౌన్సిళ్ళకు ప్రస్తుతమున్న కమీషనర్లనే స్పెషల్ ఆఫీసర్లుగా నియమించుతారు. ఇప్పటికి లోకల్‌బోర్డులకు, మ్యునిసిపాలిటీలకు ఎన్నికలు జరిగి ఎనిమిదేళ్లయింది.

స్వతంత్ర భారతంలో ఐక్య కేరళరాష్ట్రం నిర్మించండి

తిరువాన్కూరు స్టేట్‌కాంగ్రెసుకు జయప్రకాశ్ సందేశం

బొంబాయి, మార్చి 30

రేపు 'నాగర్ కోయిల్' లో జరుగబోయే తిరువాన్కూరు స్టేటు కాంగ్రెసు సమావేశానికి భారత సోషలిస్టుపార్టీ కార్యదర్శి జయప్రకాష్ నారాయణ సందేశాన్ని పంపుతూ దివాను ప్రవేశపెట్టబోవు 'అమెరికన్ రాజ్యాంగపట్టాన్ని' ఐక్యతతో గట్టిగా ఎదుర్కోవలసినదిగా కోరారు. అటువంటి నీచమైన చట్టాన్ని ప్రవేశ పెట్టడానికి చేసేప్రయత్నాల నన్నింటినీ, తమ యావత్తు శక్తిని ఉపయోగించి భగ్నపరచడానికి ఆయన తగినసలహా యిచ్చారు.

భారత స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా తిరువాన్కూరు పరిపాలకులు బ్రిటిష్ ప్రభుత్వముతో చేతులుకలిపి చేసేకుట్రను తీవ్రంగా ఖండించారు.

స్వతంత్ర భారతంలో భాగంగా ఉన్న ఐక్యకేరళరాష్ట్రంలో ప్రజాస్వామిక తిరువాన్కూరు నిర్మించవలసిందిగా తిరువాన్కూరు ప్రజలకు జయప్రకాష్ తన సందేశంలో ఉద్బోధించారు.

Edited; Printed and Published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Mogalrajapuram, Bezwada.

END OF ISSUE